# అపార్థం

సులోచన



మధ్యాహ్నం పన్నెండు గంటలైంది. ఎండ నిప్పులు చెరుగుతున్నది. గ్రీష్మ ఋతువు కావటంతో రామారావు అంత ఎండలోను పనిమీద యింటికి వచ్చాడు. ఆత్రుతగా పెట్టె తెరచి చూశాడు. అంతే అతనికి నోట మాట రాలేదు. అతని బుర్రలో ఆలోచనలు గందరగోళంగా ఉన్నాయి.

రోజూ ప్రొద్దునే పొలం వెళ్ళి సాయంత్రానికి వస్తాడు రామారావు. భార్య ఇందిర పాలేరుచేత రామారావుకు క్యారియర్ పంపుతుంది. ఈ రోజు అతను పట్నం వెళ్ళాల్సిన పని ఉండటంతో ఇంటికి వచ్చాడు. రాత్రి ఇందులో పెట్టిన డబ్బు తెల్లవారే సరికి ఎలా మాయం అయిందో అతని ఊహకు అందటం లేదు. ఆ ఇంట్లో రామారావు, ఇందిర కాక రామారావు తల్లి సుందరమ్మ, తమ్ముడు సుబ్బారావు, మరదలు మాణిక్యం ఉంటారు.

"అమ్మా! నా పెట్టెలో పదివేలు పెట్టాను. నీకేమన్నా తెలుసా" అని అడిగాడు.

"నీ పెట్టెలో పెట్టింది నాకెట్లా తెలుస్తుందిరా? అయినా పదివేలు ఎవరన్నా పెట్టెలో పెట్టుకుంటారట్రా? లక్షణంగా బీరువా వుందికదా! అందులో పెట్టేదాన్నికదా నాకు ఇస్తే" అని ఆవిడ మందలించింది.

ఆ సమయంలో సుబ్బారావు ఇంట్లో లేడు. మరదలు తన గదిలోకి అడుగుపెట్టదు. మరి ఎవరి పని అయి ఉంటుంది అనుకున్నాడు.

రామారావు ఇందిరతో పెళ్ళయి ఎనిమిది ఏళ్ళు అవుతోంది. ఇందిర తల్లిదండ్రులు ఏదో కొద్దిపాటి లాంఛనాలతో కట్నం లేకుండా పెళ్ళి చేశారు. వాళ్ళకు ఇందిర కాక ఇంకా ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగపిల్లవాడు ఉన్నారు.

రామారావుకి, సుబ్బారావు కలిసే వ్యవసాయం చేస్తారు. వాళ్ళకు ఇరవై ఎకరాల మాగాణి, పది ఎకరాల మెట్ట ఉన్నది. సుబ్బారావుకు పెళ్ళి అయి ఆరేళ్ళు అయింది. వాళ్ళకు ఒక్కడే కొడుకు. తమ్ముడు కొడుకు రవి అంటే రామారావుకు పంచ ప్రాణాలు. సుబ్బారావు కొడుకు రవి, తనకూతురు దుర్గ రెండు కళ్ళు రామారావుకు. రామారావు, సుబ్బారావు అరమరికలు లేకుండా ఉంటారు. పై పెత్తనమంతా సుందరమ్మది. పొలం పనులు చేయించటం లెక్కలు చెప్పడం రామారావు సుబ్బారావుల వంతు.

"అమ్మా, ఇందిర ఎక్కడికి వెళ్ళింది" అడిగాడు తల్లిని. "ప్రక్క వాళ్ళింట్లో ఉన్నట్లుంది పిలుస్తా ఉండు" అంది. కొద్దిసేపైన తరువాత ఇందిర వచ్చింది.

కళ్ళ మీద చేతులు అడ్డంగా పెట్టుకొని పడుకున్న రామారావు మంచం దగ్గరికి వెళ్ళి "మీ ఒంట్లో బాగుండలేదా? పట్నం వెళ్ళాలన్నారుగా."

"ఇందిరా! పెట్టెలో పెట్టిన డబ్బు తీశావా?" అనడిగాడు రామారావు.

"లేదండీ! మీరు డబ్బు పెట్టిన విషయం నాకసలు తెలీదు" అన్నది ఇందిర.

ఎవ్వరికీ తెలియకుండా ఎలాపోతుంది అన్నాడు అసహనంగా.

సుబ్బారావు తీసుకొని వుండడు. ఎందుకంటే వడ్లు అమ్మిన డబ్బును ఇద్దరం చెరొక పదివేలు తీసుకొని మిగిలింది అమ్మకిచ్చేద్దాం కదా అనుకున్నాడు రామారావు.

"నిజం చెప్పకపోతే నలుగురిలో నీ పరువు తీస్తాను. నువ్వు తియ్యకపోతే ఎవరు తీస్తారు" అన్నాడు రామారావు బెదిరిస్తూ.

"నామాట నమ్మరేంటి మీరు" అంది పూడుకు

పోయిన గొంతుతో బాధగా ఇందిర.

"నిజం చెప్తావా? చెప్పవా" అని చెంపమీద కొట్టాడు.

ఇందిర తలఅడ్డంగా ఊపింది తియ్యలేదనట్లు. అయినా వినిపించుకునే స్థితిలో లేడు రామారావు. జుట్టు పట్టుకుని వీపుమీద దబదబా బాదాడు.

ఈ గోలకి సుందరమ్మ వచ్చి "నీకు జ్ఞానమేమన్నా వుందా? ఎందుకు ఆ పిల్లను చెండుకు తింటావు? తియ్యలేదని ఒక ప్రక్క ఏడుస్తుంటే వినవేం. నువ్వు ఎక్కడ పెట్టి మర్చిపోయావో" అన్నది.

"నీకు తెలీదు నువ్వూరుకో, తీసానని చెపుతుందా తీసి" మళ్ళీ కొట్టబోయాడు.

సుందరమ్మ అడ్డవచ్చి "ఆ అమ్మాయిని అలా ఒళ్ళు తెలీకుండా కొడుతున్నావు. తగలరాని చోట తగిలితే ఏమౌంతుందో తెల్సా? అన్నది ఆవేశంగా.

కోపంతో బయటకు వెళ్ళిపోయాడు రామారావు. ఆ వెళ్ళటం వెళ్ళటం మూడో రోజున తిరిగి ఇంటికి వచ్చాడు. వచ్చిన దగ్గర నుంచి ఇందిరతో మాటా పలుకులేదు.

సుబ్బారావుకు పేకాట పిచ్చి. రామారావుకు పట్నంలో ఒక పతివ్రత ఉంది. దానికోసం పట్నం వెళుతుంటాడు. ఇప్పుడు అక్కడే ఉండి రెండురోజుల తర్వాత ఇంటికి వచ్చాడు.

ఇందిర అన్నం పెట్టినా తినటం మానేశాడు. ఆమె వండినదని తెలిస్తే తినడు. ఇందిర ఉనికే గిట్టడం లేదు అతనికి.

ఇందిర నిస్సహాయంగా ఉన్నది, ఏమి చేయలేక ఇందిర జీవితం యాంత్రికంగా నడుస్తున్నది.

"కోపం తగ్గి మాములుగా ఉంటాడు కొన్నాళ్ళుపోతే" అనుకున్నది ఇందిర. రెండు సంవత్సరాలు గడిచినా రామారావులో మార్పులేదు. మారతాడు అనుకున్న ఇందిర ఆశ నిరాశే అయింది.

అత్తింట్లో నాలుగు రోజులు పుట్టింట్లో నాలుగు రోజులు ఉంటున్నది. కూతుర్ని భార్యతో పంపట్లేదు రామారావు. ఇదివరకైతే రామారావే వెంట పెట్టుకొని భార్యను పుట్టింటికి తీసుకెళ్ళేవాడు. రెండు రోజులు అక్కడ ఉండి భార్యను తీసుకొని వచ్చేవాడు. ఎప్పుడు లేని కూతురు వంటరిగా రావటంతో వాళ్ళకు అనుమానం వచ్చింది.

"ఇందిరమ్మా! ఇదివరకు అల్లుడు నిన్ను తీసుకొని వచ్చేవాడుగా! ఇప్పుడు నువ్వు ఒక్కదానివే ఒంటరిగా అందునా దుర్గను కూడా తీసుకురాకుండా వస్తున్నావు" అన్నాడు తండ్రి.

"ఆయనకు పొలం పనితో తీరడంలేదు. నీకు ఇన్నాళ్ళ నుంచి అలవాటైందిగా వెళ్ళి రావటం, వెళ్ళు అన్నారు. దుర్గ వాళ్ళ బామ్మను వదలి రానంది అంతే" అని అబద్ధం చెప్పింది.

"నువ్వు ఏదో దాస్తున్నట్లు అనిపిస్తున్నది మాకు" అన్నది తల్లి.

"నీ కష్టసుఖాలు మాతో కాకపోతే ఎవరితో చెప్పుకుంటావే పిచ్చిదానా."

తండ్రి మాటలకు దుఃఖాన్ని దాచుకోలేకపోయింది. బావురుమని ఏడ్చింది. జరిగిందంతా చెప్పింది.

"అదేంటే! ఎనిమిదేళ్ళుగా కాపురం చేస్తున్నావు. నిన్ను ఆ మాత్రం నమ్మకపోవడ మేమిటి? నీ మీద ఈ అభాండం వెయ్యడం ఏమిటి? మీరిద్దరు అన్యోన్యంగా ఉంటే ఎంతో సంతోషించాం ఇన్నాళ్ళు" అంది తల్లి కళ్ళ నీళ్ళతో.

"నేను వెళ్ళి అల్లుడితో మాట్లాడుతాను అని కూతురుతో చెప్పి, రామారావు దగ్గరకు వెళ్ళాడు ఇందిర తండ్రి.

"నీవు దాన్ని అనుమానంతో అలా హింసించటం భావ్యం కాదు. మాకు చాలా బాధగా ఉంది. దానికి ఏ పాపము తెలీదు. పోయిన డబ్బు నేను తల తాకట్టు పెట్టి అయినా నీకు తెచ్చిస్తాను. నీవు మాములుగా ఉంటే" అన్నాడు అల్లుడితో.

"నాకు మీరేం తెచ్చి ఇవ్వాల్సిన పనిలేదు. నా మనసు నాకు తెలీకుండానే విరిగిపోయింది. ఇంకా మీరెన్ని చెప్పినా అతకదు. ఇష్టం అయితే మీ అమ్మాయిని ఇక్కడ వుంచండి లేదా తీసుకు వెళతానంటారా, తీసుకువెళ్ళండి. మీరు ఎలా చేసినా నాకభ్యంతరం లేదని" సమాధానం కోసం చూడకుండా వెళ్ళిపోయాడు అవతలికి.

"నా దగ్గరే ఉండువుగాని రామ్మా ఇందిరా" అన్నాడు తండ్రి.

"వచ్చి వెళుతుంటాలే నాన్న! మీకు భారంగా ఉండటం ఎందుకు?" అంది ఇందిర.

"మాతో పాటే ఉండువుగాని, మాకేమి భారం



## కరెంటాఫ్

'స్వయంవరం' రెండు వందల రోజులాడింది. 'ప్రేమించు' శతదినోత్సవానికి పరుగులు తీస్తుంది. అయితే... నాకు 'ప్రేమించు' చిత్రంలో గుడ్డిపాత్ర గుండెల్ని పిండేసింది... ఆ పాత్ర నేనే అయినట్లు ఫీలయ్యేదాన్ని నిజంగా. గుడ్డితనం నరకం. అది అనుభవించినవారికే తెలుస్తుంది. ఆ మధ్య 'ప్రేమించు' చిత్రం గురించి కబుర్లు చెప్పుకుంటుండగా ఓ నిముషం కరెంటాఫ్ అయింది. అంతే! భయంకరమైన వాతావరణం మళ్ళీ లైట్లు వెలిగేదాకా, 'గుడ్డి' వారిజీవితంలో శాశ్వతంగా కరెంటాఫ్ అవుతుందే. మరి దాని మాటేమిటి? అంటోంది గుడ్డి పాత్రను నిజజీవితంగా ఊహించుకున్న లయ.



## అదే..... ఇష్టపడతాను

సుస్మిత సేన్ తెగేసి చెప్తుంది అదే ఇష్టపడతాను అంటూ.... ఏవిటి 'అదే' అంటే అనుకుంటున్నారా? తెలివితేటలు మగ వాడిక్కావాలట. అటువంటి తెలివి తేట లున్న బాయ్‌ఫ్రెండ్స్ ఇద్దరేనట. ఒకటి విక్రమ్‌భట్. రెండవది సంజయ్‌నారంగ్. విమ్రభట్ నుండి దూరమైపోయినా సంజయ్ నారంగ్ మాత్రం కేండిల్ లైట్ డిన్నర్‌ల్లో పాల్గొంటునే వున్నాడు. అతనితో గంటల తరబడి మాట్లాడుతున్నా హాయిగా వుంటుంది. రొమేంటిగ్గా మాట్లాడ్డం పెద్ద ఆర్టు.... ఆ ఆర్టు సంజయ్‌లో వుంది. అదే ఇష్టపడతాను అంటుంది సుస్మిత.



కాదు.”

“దుర్గ కోసమైనా నేను ఇక్కడ ఉండాలి.” అన్నది ఇందిర.

“సుందరమ్మ కలుగజేసుకొని నేనూ శత విధాల చెప్పిచూశానండీ, పెడచెవిన పెడుతున్నాడు. కొన్నాళ్ళు పోతే వాడే మారతాడులెండి. ఇందిర ఇక్కడే ఉంటుంది” అన్నదావిడ. ఇందిర తండ్రి వెళ్ళిపోయాడు.

రామారావు వ్యవసాయం కూడా సరిగ్గా పట్టించుకోవడంలేదు. పట్నంలోనే ఉంటున్నాడు. నాలుగు రోజుల కొకసారి కూతురును, రవిని చూడ టానికి వస్తున్నాడు.

సుందరమ్మ కొడుకును గురించి పట్టించు కోవడం మానేసింది. రామారావు పట్నంలో రిజిష్టరు మ్యారేజీ చేసుకున్నాడని తెలిసింది. ఇందిర విని కృంగిపోతున్నది. సుందరమ్మ మాత్రం ఊరుకో లేదు. నోటికి వచ్చినట్లు తిట్టింది.

చెడు అలవాట్లతో రామారావు ఆరోగ్యం దెబ్బ తింది. రోజు రోజుకి అతని ఆరోగ్యం క్షీణిస్తున్నది. పట్నం వెళ్ళే ఓపిక లేక ఇంట్లోనే ఉంటున్నాడు.

దుర్గే కావాల్సినవన్నీ చూస్తోంది. ఇందిర నిర్లి ప్తంగా ఉంటున్నది.

తమ్ముడు సుబ్బారావు లోపల్లోపల తెగ బాధ పడుతున్నాడు తను చేసిన పనికి.

ఒకరోజు రామారావు దగ్గర చేరాడు. రామా రావు పని రోజుల్లో వుంది. రామారావు ప్రక్కన మంచంలో కూర్చుని “అన్నయ్యా! నన్ను క్షమించు” అని చేతులు పట్టుకొని బొటబొటా నీళ్ళు కారుస్తు న్నాడు.

“నేను నిన్ను క్షమించడం ఏమిటి? నువ్వు ఏం తప్పు చేశావని?” అన్నాడు హీన స్వరంతో.

“నువ్వు, వదినా ఇలా ఉండటానికి కారణం నేనే. మీ జీవితాన్ని నాశనం చేసిన దుర్మార్గుడిని. నాకు నిష్కృతి లేదు” అని భోరున ఏడ్చాడు.

సుందరమ్మ విని నాలుగు దులిపింది.

“తీరిగ్గా ఇప్పుడు చెబుతున్నావు సిగ్గులేదూ? నీకు డబ్బు కాజేయాల్సిన అవసరం ఏం వచ్చింది. నీ మూలంగా వాళ్ళ జీవితం నిలువునా నాశనం అయింది.

ఛీ! నీ ముఖం నాకు చూపించకు” అందావిడ ఆవేశంగా. తల్లి మాటలకు సమాధానం చెప్పకుండా తల దించుకున్నాడు.

రామారావుకు కళ్ళవెంట నీరు కారుతున్నది. “ఒరేయ్! మీ వదినకు ఏ కష్టం రాకుండా చూసుకో. దుర్గను ఒక ఇంటిదాన్ని చెయ్యి కంపించిన స్వరంతో అన్నాడు రామారావు.

“ఇలా అయినా నా జీవితానికి సార్థకత ఏర్పడుతుంది. నా గొంతులో ప్రాణం ఉన్నన్నాళ్ళు వదినకు ఏ కష్టం రానీను. నీవు ఈ అప్పగింతలు ఏంటి?” అన్నాడు. ఎక్కువ సేపు బ్రతకడని తెలిసి కూడా సుబ్బారావు.

“ఏం మాటలురా! అవి? నువ్వు కోలుకుంటావు! మీరిద్దరూ సంతోషంగా నట్టింట తిరుగుతారు. అలా అవాచకంగా మాట్లాడకు.” మందలింపు ధోరణితో అన్నది రామారావు తల్లి.

ఇందిర దూరంగా నుంచుని వింటున్నది. ఇందరను దగ్గరకు రమ్మని పిలిచాడు. ఇందిర చేతిని తన చేతిలోకి తీసుకుని “నన్ను క్షమించు ఇందిరా!” అని అంటూనే ప్రాణం వదిలాడు.

నా పేకాట వ్యసనంతో ఒక నిండు జీవితం బలి అయిపోయింది అని అన్న మీదపడి భోరున ఏడ్చాడు సుబ్బారావు. ❋


## ఏజంట్లు కావాలి

ఈ క్రింద ఇచ్చిన జిల్లాలోని ఊళ్ళలో 'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వారపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించటానికి డిపాజిట్ కట్టగల ఏజంట్లు కావాలి.

**వివరాలకు:** సర్క్యులేషన్ మేనేజర్, ఆంధ్ర ప్రచురణ ప్రయివేట్ లిమిటెడ్, పోస్ట్ బ్యాగ్ నెం.399, మైలాపూర్, చెన్నయ్ - 600 004.

### కృష్ణా జిల్లా

నూజివీడు, గన్నవరం, ఉయ్యూరు, ముదినేపల్లి, మల్లేశ్వరం, జగ్గయ్యపేట, నందిగామ, కంకిపాడు, మైలవరం, తిరువూరు, నిడుమోలు, అవనిగడ్డ, విజయవాడ-1, విజయవాడ-2, పటమట, కృష్ణలంక, విద్యాధరపురం, గాంధీనగర్, పెనమలూరు, సింగ్‌నగర్, ఇబ్రహీంపట్నం.

### గుంటూరు జిల్లా

రెపల్లె, వేమూరు, దుగ్గిరాల, ప్రత్తిపాడు, తాడికొండ, సత్తెనపల్లి, పెదకూరపాడు, కూచినపూడి, పొన్నూరు, బాపట్ల, గురజాల, మాచెర్ల, వినుకొండ.

### ప్రకాశం జిల్లా

సంతనూతలపాడు, కందుకూరు, కనిగిరి, కొండపి, ఉదయగిరి, పరుచూరు, మార్టూరు, అద్దంకి, కంభం, దర్శి, మార్కాపురం.

### నెల్లూరు జిల్లా

అల్లూరు, కోవూరు, ఆత్మకూరు, రాపూరు, సర్వేపల్లి, సూళ్ళూరుపేట, వెంకటగిరి, నాయుడుపేట, ఉదయగిరి, మైపాడు.

### చిత్తూరు జిల్లా

వేపంజేరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు, పీలేరు, చంద్రగిరి, వెంకటగిరి, సత్యవీడు, నగరి.